జిల్లాలో 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

మెదక్ అర్బన్, నవంబర్30 ప్రభాతవార్త:
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని డిసెంబర్ 1వ తేదీ నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

కేతకిని దర్శించుకున్న ఆర్ కృష్ణయ్య

కేతకి ఆలయాన్ని దర్శించుకున్న ఆర్ కృష్ణయ్య

ఝరాసంగం, నవంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలో భక్తులచే నిత్య పూజ లందుకుంటూ పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో జంగములు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జంగ మ స్వాములు కృష్ణయ్యను ఆశీర్వచాలను చేసి తీర్థ ప్రసాదాలు అందేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆర్ కృష్ణయ్యను ఆలయ సిబ్బంది సన్మానించారు.

ఆర్‌డిఓకు మెమోరండంను అందచేస్తున్న డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి

ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి

డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్, నవంబరు 30, ప్రభాతవార్త: రైతులను దగా చేసేందుకు తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిసిసిఅధ్యక్షురాలు తూర్పు నిర్మలా జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. పిటిసిసి పిలుపు, సంగారెడ్డి ఎమ్మెల్యే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి సూచనల మేరకు బుధవారం నిర్మల జగ్గారెడ్డి అధ్యక్షతన జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆర్‌డిఓకు మెమోరండంను అందచేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్ అమలులోకి వచ్చాక 20లక్షల కుటుంబాల పట్టా భూములను నిషేదిత భూములుగా ప్రకటించారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆదివాసులకు భూములను సాగు చేసుకునేందుకు చట్టాన్ని రూపొందిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసుల భూములను కబ్జా చేస్తూ ఆదివాసుల ఆత్మహత్యకు కారకులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, పోడు భూములను రైతులకు అప్పగించాలని, ఆదివాసుల హూములను వారికే అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిసిసిసి రాష్ట్ర కార్యదర్శి తోపాజీ అనంతక్రిష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడీల రాంరెడ్డి, నాయకులు బుచ్చిరాములు, ప్రకాశ్, తొగర్‌పల్లి ప్రభు, ఆంజనేయులు, మాజీ జడ్పీటిసి సభ్యులు సంగమేశ్వర్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు సంగారెడ్డి పట్టణ మైనార్టీ సెల్ నాయకులు తాహెర్ అలీ, ఖతుల్, బండి నర్సింలు, రాజంపేట శ్రీను, కసిని రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసులో భర్తకు జైలుశిక్ష

వర్గల్, నవంబరు 30 (ప్రభాతవార్త): వరకట్న వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య చేసుకోవడంతో భర్తకు 7 సంవత్సరాల కఠిన కారాగార జైలుశిక్ష పడినట్లు గజ్వేల్ ఎసిపి రమేష్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్గల్ మండలం గిర్మాపూర్ గ్రామానికి చెందిన పీర్లపల్లి బిక్షపతి, లక్ష్మిలు వారి పెద్ద కూతురు మాధవిని 2017 సంవత్సరంలో మండల పరిధిలోని మజీద్‌పల్లి గ్రామానికి చెందిన గమిలిపురం వెంకటస్వామికి ఇచ్చి వివాహం జరిపించారు. ఒక సంవత్సరం పాటు వారి సంసారం సాఫీగా సాగగా భర్త, అతని కుటుంబసభ్యులు మాధవిని అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా, శారీరకంగా హింసించారు. పెద్దల సమక్షంలో నచ్చజెప్పినప్పటికీ మార్పు రాకపోవడంతో భర్త వేధింపులు తాళలేక మాధవి 2019 జనవరి 12న అత్తగారి ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో మాధవి తల్లిదండ్రులు భర్త, అతని బంధువులపై ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేయడంతో అప్పటి గజ్వేల్ ఎసిపి నారాయణ పరిశోధన ప్రారంభించి నేరస్థున్ని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు పంపించగా కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కోర్టులో కేసు ట్రయల్ సమయంలో గజ్వేల్ ఎసిపి రమేష్, తొగుట సీఐ కమలాకర్‌లు కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో కేసు విచారణ జరుగగా బుధవారం ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్ డాక్టర్ టి.రఘురాం ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్థునిపై నేరం రుజువైనందున 7 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. నేరస్థునికి శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్‌లింగం తన వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుళ్ళు గణేష్, లావణ్య, బాపురెడ్డి, కోర్టు లైజనింగ్ ఏఎస్ఐ స్వామిదాస్, హెడ్ కానిస్టేబుల్ రాజమల్లులు సహకరించగా వీరిని జిల్లా పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అభినందించినట్లు ఏసిపి రమేష్ తెలిపారు.

మన ఊరు-మన బడి పనులు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

అధికారులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

పెద్దశంకరంపేట, నవంబర్30 ప్రభాతవార్త:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులకు సూచించారు. బుధవారం పెద్దశంకరంపేటలోని మోడల్ పాఠశాలతో పాటు చీలపల్లి, ఉత్తులూర్, జంబికుంట గ్రామాల్లో కొనసాగుతున్న పనులతో పాటు పలు అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. మండలంలో పనులు నెమ్మదిగా కొనసాగుతుండటంతో ఆమె అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని ఆమె సూచించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీవో రఫీఖ్ ఉన్నీసా, పీఆర్ డీఈ శ్రీనివాస్, ఏఈ బాలలింగం, ఆయా గ్రామాల సర్పంచులు పార్వతి, ప్రకాష్, మామిడి సాయమ్మ, ఏపీవో సుధాకర్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, హెచ్ఎం రామచంద్రాచారి, ప్రిన్సిపాల్ విఠల్ నాయక్, సంగమేశ్వర్, నాయకులు కోణం అంజయ్య, శంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ యం రమణకుమార్

సంగారెడ్డి టౌన్, నవంబరు 30, ప్రభాతవార్త: జిల్లాలోని ఆయా గ్రామాల్లో డిసెంబరు మాసంలోని 31 రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ పేర్కొన్నారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ఎలాంటి సమావేశాలు, బహిరంగ సభలు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు తెలుపరాదన్నారు. ప్రజా ధనానికి నష్టం కల్గించే వారిపై, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు పోలీసులకు తమ వంతు సహకరించాలని ఎస్పీ యం రమణకుమార్ జిల్లా ప్రజలకు సూచించారు.

విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న కృష్ణయ్య

ఝరాసంగం, నవంబరు 30, ప్రభాతవార్త: ఝరాసంగం లోని బీసీ బాలుర వసతి గృహాన్ని, కస్తూర్భా గాంధీ బాలికల, మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలలను బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బుధవారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో, వసతి గృహంలో విద్యార్థులతో కృష్ణయ్య ప్రత్యేకంగా మాట్లాడి పాఠశాల, వసతి గృహాల్లో కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువులను ఆర్జించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

స్వశక్తి సంఘాల పేరుతో

మెప్మా బ్యాంకులకు టోకరా

- -2019లో హుస్నాబాద్ గ్రామీణ బ్యాంకులో ఐదు లక్షల రుణం
- - రుణం చెల్లించకుండానే స్వశక్తి సంఘం ఎత్తివేత
- -మరో స్వశక్తి సంఘం పేరుతో అదే సభ్యులను నియమించుకుని రుణం పొందిన మెప్మా
- -బ్యాంకర్ల రుణనోటీసులతో లబోదిబోమంటున్న స్వశక్తి సంఘం సభ్యులు
- -మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ప్రతినిధిపై ఫిర్యాదు చేసిన బాధిత సభ్యురాలు అస్మిత

హుస్నాబాద్,నవంబరు 30,ప్రభాతవార్త: పట్టణ ప్రగతి, పేదరిక నిర్మూలన కార్యక్రమాలతో పాటు కుట్టుశిక్షణ లాంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మహిళల పురోభివృద్ధికి పాటుపడేందుకు దోహదపడాల్సిన మెప్మా ప్రతినిధులు తమ ఆర్థికాభివృద్ధికోసం మాత్రమే పని చేస్తున్నట్లు వీరి తీరును గమనిస్తే అవగతమవుతోంది.కంచె చేను మేసిన విధంగా మెప్మాలోని అవినీతి దందాలు లెక్కలు తేలుస్తున్నాయి. మహిళల సాధికారత ఆర్థికాభివృకి చేయూత నందిస్తూ మహిళల కుటుంబాల ఆర్థిక పరిపుష్టికి ఇతోధికంగా సాయం అందించేలా చైతన్యపరిచే మెప్మా ప్రతినిధి బృందం అందిన అవకావాన్ని ఏమాత్రం వదులుకోకుండా తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ బ్యాంకర్లకు టోకరా వేసేలా వ్యవహరిస్తున్న తీరు ఒకటి హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇక ఈ హుస్నాబాద్ మెప్మా రిసోర్స్‌పర్సన్ పరకాల పద్మ తంతు వ్యవహారంపై లోతుగా తెలుసుకునే ప్రయత్నంలో సమాచారం సేకరిస్తున్న దశలో మరో అవినీతి తిమింగలం అయిన మెప్మా బృందం మరో రిసోర్స్‌పర్సన్ స్వర్ణలత విషయం సైతం బట్టబయలైంది.స్వర్ణలత సభ్యుల నుండి చెక్కులను మిస్‌యూజ్ చేస్తూ బ్యాంకర్లకు దొరకిపోవడంతో వారు ఇచ్చిన సమాచారం మేరకు మహిళా గ్రూపు సభ్యులు స్వర్ణలతతో వాగ్వివాదానికి దిగి గొడవ ముదిరిపోవడంతో సదరు మెప్మా ప్రతినిధి గత మూడు మాసాల క్రితం స్వర్ణలతను మెప్మా విధుల నుండి తప్పించే నిర్ణయం తీసుకున్నట్లు విషయం బయటకు వచ్చింది.ఇంకా ఈ హుస్నాబాద్ మెప్మా స్వశక్తి సంఘాలను ఎలా పరిపుష్టి చేస్తూ ఆర్థికాభావృద్ధిని సాధిస్తన్నాయని తెలుసుకునే ప్రయత్నంలో కూలంకషంగా లోతుగా లోపాయికారి తనంతో మెప్మా ప్రతినిధులు పరకాల పద్మ సహకారంతోనే బ్యాంకర్లను బోల్తా కొట్టించేలా వ్యవహరించిన తీరు వెలుగుచూసింది.ఈ సంఘన జరిగింది 2019 సంవత్సరంలో అయితే బ్యాంకర్లు తమ బ్యాంకులో పొందిన రుణాన్ని ఇంతవరకు చెల్లించడంలేదంటూ మొదటి రెండవ సారి నోటీస్‌లను జారీ చేసింది.ఇదిలా ఉండగా మొదటిసారి నోటీస్‌లు జారీ చేసిన బ్యాంకు వారి నోటీసులు స్వశక్తి సంఘం సభ్యుల దరి చేరకుండా మెప్మా ప్రతినిధులు తమ బుద్ధి కౌశలాన్ని ప్రదర్శించి సభ్యులకు నోటీసులు అందకుండా గోప్యంగా ఉంచేలా చేయగలగారు.కానీ రెండవసారి నోటీసుల సమయంలో ఈ తంతును కొనసాగించలేక చతికిలబడటంతో నోటీసులు సభ్యుల ఇంటికి చేరకుని మెప్మా ప్రతినిధులను నిలదీసేలా చేయడంతో హుస్నాబాద్ గ్రామీణ బ్యాంకులో పొందిన రుణంకు సంబంధించి ఐదు లక్షల రూపాయలకు గాను కొంత మొత్తాని జమచేసి చేతులు దులుపుకున్నారు.ఈ మెప్మా అవినీతి తంతు విషయంపై బాధిత మహిళ పూదరి అస్మిత బ్యాంకులో ఎలాంటి రుణం పొందకుండా అసలు తాను స్త్రీ స్వశక్తి సంఘంలో సభ్యురాలిగా చేరకపోయినప్పటికీ ఇదేం బ్యాంకు నోటీస్ అంటూ గ్రామీణ బ్యాంకును ఆశ్రయించింది.బ్యాంకును ఆశ్రయించిన ఆ మహిళకు కళ్ళు చెదిరే విషయాలను బ్యాంకుశాఖ బహిర్గతం చేసింది.బాంయంకువారు చెప్పినట్లుగా వారి రికార్డుల ప్రకారం తానూ ఆ స్వశక్తి సంఘంలో సభ్యురాలుగానే తన పేరును నమోదు చేసి పెట్టినట్లు బ్యాంకు మేనేజర్ మేనేజర్ వెల్లడించడంతో అక్కడి నుండి నేరుగా మెప్మా వ్యవహారాన్ని తేల్చడానికి ఆ ప్రతినిధుల సంగతిని చెప్పేందుకు వచ్చి హుస్నాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో పూదరి అస్మిత రాతపూర్వక ఫిర్యాదును సైతం చేశారు.ఇదిలా ఉండగా హుస్నాబాద్ మెప్మా కమ్యూనిటీ అధికారి రాజు ఈ అవినీతి విషయాన్నితొక్కిపెట్టే ప్రయత్నం చేస్తూ తమకు వివరాలను అందించడం లేదని బాదితురాలు అస్మిత వాపోతోంది.

మెప్మా సంస్థకు సంబంధించిన దృశ్యం

మెప్మాతో అవినీతి తంతుపై పూది అస్మిత

హుస్నాబాద్‌కు చెందిన ఇటీవల నూతనంగా వివాహమై హుస్నాబాద్‌లో మకాం పెట్టిన కొద్ది రోజులకు మెప్మా రిసోర్స్ పర్సన్ పరకాల పద్మ అస్మిత ఇంటికి వచ్చి మహిళాగ్రూప్‌లో పొదుపు చేసి అభ్యున్నతిని సాధించేందుకు తోడ్పాటునిస్తామని నమ్మబలికి అస్మితకు సంబంధించిన ఆదార్ కార్డు,పాస్‌పోర్టుసైజ్‌ఫోటోతో పాటు తెల్లకాగితాలపై దస్తూరి చేయించకుని వెళ్ళిందని అటు తర్వాత కొంతకాలం గడిచినా తనకు సభ్యురాలిగా చేర్చుకకుండా కాలయాపన చేస్తున్న విషయంపై దాకబు చేయగా గ్రూప్‌లో సభ్యులు కావలసి ఉందని మొత్తం సభ్యులు నిండిన తర్వాతనే నీకు సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని పరకాల పద్మ చెప్పడంతో తాను ఊరుకున్నానని పూదరి అస్మిత వాపోతూ చెప్పింది.తనకు ఎలాంటి సభ్యత్వం కల్పించకుండానే జైసంతోషిమాత అనే ఒక గ్రూపులో తాను సభ్యురాలిగా చూపిస్తూ 2019లో హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 5లక్షల రుణం పొందినట్లు తనకు బ్యాంకుశాఖ మేనేజర్ వెల్లడి చేశారని అస్మిత వాపోయారు. ఇదే కాకుండా తమ పేరుతో బ్యాంకుతో రుణం తీసుకున్నాక ఐదు లక్షల రూపాయల బ్యాంకు రుణంలో కొంత మొత్తం చెల్లించి అట తర్వాత ఈ గ్రూపును ఎత్తివేస్తున్నట్లు ప్రకటించి ఈ గ్రూపులోని కొందరు సభ్యులతో కలిసి ఐక్యతా అనే గ్రూపును ఏర్పాటు చేసి యూనియన్‌బ్యాంక్‌లో తిరిగి రుణం పొందినట్లుగా తనకు బహిర్గతమైందని ఇలా మోసం చేసి మహిళల అభ్యన్నతికి వీరు పాటుపడుతున్న తీరుపై మున్సిపల్‌శాఖలోని మెప్మా అధికారులు ఆర్డీఓ పరకాల పద్మ అవినీతి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుని మహిళాగ్రూపులకు న్యాయం చేయాలని పూదరి అస్మిత విజ్ఞప్తి చేస్తుంది.

ధరణి పోర్టల్ కాదు.. దరిద్రపు పోర్టల్

మాజీ మంత్రి గీతారెడ్డి

జహీరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త: ధరణి పోర్టల్ కాదని, దరిద్రపు పోర్టల్ అని మాజీ మంత్రి, టిసిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెట్టి గీతారెడ్డి పేర్కొన్నారు. బుధవారం టిపిసిసి ఆదేశాల మేరకు పట్టణంలోని సుభాష్‌గంజ్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రైతు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ధరణి పోర్టల్‌తో రైతులు దగా పడ్డారని విచారం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌లో పట్టా భూములను నిషేదిత భూములుగా, వక్ఫ్‌బోర్డు భూములుగా, ఫారెస్టు ల్యాండ్‌గా చూపుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. పట్టా భూములు ఉన్నా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు అందుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పేద దళిత రైతులకు అందచేసిన అసైన్డ్ భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం ఆ భూములను గుంజుకునేందుకు కుట్రలు పన్నుతుందోని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలమయిందని మండిపడ్డారు. కౌలు రైతులకు దళిత బంధును అందచేయడం లేదని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కౌలు రైతులకు 15వేల రూపాయలను సాగుకోసం సహాయం అందచేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, హనుమంతరావు పాటిల్, పి రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సూద్, జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. అందకు ముందు పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయానికి పార్టీ నాయకులతో చేరుకుని ఆర్‌డిఓకు మెమోరండంను అందచేశారు.

రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి గీతారెడ్డి

నిరసన దీక్షలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి


ఆర్డీఓ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తహసీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

ధరణి పోర్టల్ దొరల పోర్టల్‌గా మారింది

-డీసీసీ అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్30 ప్రభాతవార్త: ధరణి పోర్టల్ దొరల పోర్టల్ గా మారిందని మెదక్ డీసీసీ అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. బుధ వారం మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో డీసీసీ అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి రైతుల సమస్యలైన రైతు రుణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు, పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెరాస ప్రభుత్వమంటే అబద్ధాల ప్రభుత్వంగా మారిందని అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి నేటికీ నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా రుణమాఫీ చేయకపోవడంతో రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ కొత్తగా అప్పు పుట్టక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ముమ్మాటికీ ఇవి ప్రభుత్వ హత్యలుగానే భావించాలని అన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడం వల్ల లక్షలాది ఎకరాల రైతుల భూములు ఆగమయ్యాయని, ఆన్‌లైన్‌లో పెద్దఎత్తున తప్పులు దొరలడం జరిగిందని, ఎన్నో ఏండ్లుగా వారి పేరు మీద ఉన్నభూములు కోల్పోవడంతో రెవెన్యూ కార్యాల యాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దు చేసి పాత విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే పోడు భూముల కోసం దళితులు, గిరిజనులు హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని, వెంటనే సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్క రైతుకు భూమిపై హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.పీసీసీ నాయకులు మ్యాడం బాలకృష్ణ, మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పల్లె రాంచందర్‌గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, బ్లాక్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, హజీజ్, శంకరంపేట వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, మండలాల అధ్యక్షులు రమణ, శ్యాంరెడ్డి, శ్రీనివాస్, గోవింద్, శంకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఎంపీటీసీలు శ్రీనివాస్, ప్రసాద్, రమేష్‌గౌడ్, శ్రీహరి, సిద్ధాగౌడ్, పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను మోసం చేయడమే పనిగా పెట్టుకున్న సిఎం కెసిఆర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రంలో రెండు మార్లు అధికారంలోకి వచ్చిన సిఎం కెసిఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు పి.శ్రవణ్‌కుమార్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీలు మండిపడ్డారు. ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని రైతులకు ఎకకాలంలో రుణా మాఫీ చేయడంతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిపిసిసి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్ (అత్తు) అధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు.గిరిజనుల పోడు భూముల సమస్యను వెంటనే పరిష్కరించాల న్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకు లు తాదూరి శ్రీనివాస్‌గౌడ్, సొప్పదండి చంద్రశేఖర్, మిట్టపల్లి గణేష్, సతీష్‌గౌడ్, నాయిని నర్సింహ్మారెడ్డి, సామాల సంతోష్, అనిల్, గ్యాదరి మధు, కలీం, మమతరెడ్డి, పాల్గొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓ అనంతరెడ్డికి అందజేశారు.

ధరణి పోర్టల్ ఎత్తివేయాలి

గజ్వేల్, నవంబరు 30 (ప్రభాతవార్త): ధరణి పోర్టల్ ఎత్తివేసి భూ సమస్యలను పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు గజ్వేల్ నియోజకవర్గంలో వివిధ మండలాల నుండి భారీఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పిడిచెడ్ రోడ్డులో గల పెట్రోల్ బంక్ నుండి ఐఓసి కార్యాలయం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యవసాయాధికారికి వినతిపత్రం అందించి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్ తీసుకువచ్చి భూ సమస్యలు లేకుండా చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇంత వరకు రైతుల సమస్యలను తీర్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ ములుగు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి సర్వే నెంబర్ 161లో సామాన్యులకు చెందిన భూములను లాక్కొని అధికారులకు అప్పజెప్పిన మాట వాస్తవం కాదా అన్నారు. ధరణి పోర్టల్ వల్ల సాధారణ చిన్నకారు, సన్నకారు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, ధరణి పోర్టల్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ప్రజ్ఞాపూర్‌లో దళితుల భూములు ఎక్కడికి పోయాయి

ప్రజ్ఞాపూర్‌లో ప్రభుత్వం గతంలో దళితులకు ఇచ్చిన భూములు లాక్కొని ఎవరికి అప్పజెప్పారని, వందల ఎకరాల భూములు సర్వే చేసి గతంలో ప్రభుత్వ భూములు అని బోర్డులు ఏర్పాటుచేసి ఎవరికి అప్పజెప్పారని తూంకుంట నర్సారెడ్డి సిఎం కెసిఆర్‌ను ప్రశ్నించారు. సామాన్యుల, రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని చెబుతూ త

మాట్లాడుతున్న కోణం విఠల్

హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్

పెద్దశంకరంపేట, నవంబర్ 30ప్రభాతవార్త: ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులకు మూడెకరాలు, నిరుద్యోగులకు భృతి, ఇంటింటికీ ఉద్యోగం, గిరిజన బంధు, దళితబంధు వంటి హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయన్నారు. మండలంలో సంగారెడ్డిపేట, ఇసుకపాయల తండా, కట్టెల వెంకటాపూర్, జంబికుంట నుండి టెంకటి రోడ్లు, దీతో పాటు పట్టణంలోని పలు కాలనీల్లో రహదారులు ఆధ్వాన్నంగా మారినా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటను అమలు చేయాలని ఈ సందర్భంగా తీర్మాణం చేశారు. కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు శ్రావణ్, నాయకులు మంగళి కృష్ణ, దమ్ము లక్ష్మయ్య, అంజయ్య, సుభాష్, బాబు రాథోడ్, నీరుడి విశ్వనాథం, మశ్చేందర్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

పెద్దశంకరంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని మూసాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా శరత్‌కుమార్, డీఈవోగా సంగమేష్, ఆర్‌జేడీగా మల్లేశ్వరి, అటెండర్‌గా బసంత్, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ఆత్మ కమిటీ డైరెక్టర్లకు ఘనంగా సన్మానం

ఆత్మ కమిటీ డైరెక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

శివ్వంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త: నర్సాపూర్ ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా శివ్వంపేట మండలానికి చెందిన నూతనంగా నియామకమైన రామచంద్రంగౌడ్ (చెన్నాపూర్), ఆంజనేయులు (పెద్దగొట్టిముక్కుల)లను స్థానిక ఎంపీటీసీ సభ్యులు సులోచన ధర్మారెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎం.నవీన్, పీఏసీఎస్ డైరెక్టర్ వీరేశం తదితరులు ఘనంగా సన్మానించారు. ప్రజల కోసం, రైతుల కోసం కృషిచేస్తున్న రామచంద్రం గౌడ్, ఆంజయులు శ్రమను గుర్తించి ఈ పదవిని వారికి ఇవ్వడం గర్వంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. వీరిద్దరికీ నియామక పత్రాలను నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైరాబాద్ నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేసిన విషయం తెలిసిందే. తమ నియామకానికి సహకరించిన ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సబ్‌జూనియర్ అథ్లెటిక్స్‌లో మంజీరా విద్యార్థుల ప్రతిభ

బహుమతి సాధించిన విద్యార్థులు

రామాయంపేట, నవంబర్ 30, ప్రభాతవార్త : మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన 8వ సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలో రామాయంపేట మంజీరా విద్యాలయం విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్ 12 లాంగ్‌జంప్‌లో 9వ తరగతి విద్యార్థి నితీష్ మొదటి బహుమతి గెలుచుకోగా అండర్ 16లో 10వ తరగతి విద్యార్థి ఉదయ్‌కుమార్ 3వ బహుమతి, హైజంప్‌లో 10వ తరగతి విద్యార్థి విక్రమ్ 2వ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పుట్టి సురేష్, ఉపాధ్యాయురాలు వాసవి, పిఈటీ అనిల్‌లు విద్యార్థులను అభినందించారు.

రంగంపేట మండల కేంద్రంగా ఏర్పాటయ్యే వరకు ఉద్యమం

-ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్

కొల్చారం, నవంబర్ 30 ప్రభాతవార్త: రంగంపేటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. రెండవ రోజు పాదయాత్రకు సైతం జనం నీరాజనం పలికారు. కోనాపూర్ నుండి ప్రారంభమైన పాదయాత్ర పైతర, తుక్కాపూర్‌ల మీదుగా రంగంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను విరమించారు. అంతకంటే ముందు పైతర గ్రామంలో పాదయాత్రకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మారెల్లి అనిల్, సర్పంచి వెల్కన్నె సంతోష ఎల్లేశం, ఎంపీటీసీ ఆరుట్ల ఎల్లయ్యలు ఘనస్వాగతం పలికి పుర్రె ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మారెల్లి అనిల్, పుర్రె ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో రంగంపేట మండలకేంద్రంగా ఏర్పాటు అయ్యేవరకు దశలవారిగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెంటనే రంగంపేటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ప్రభాకర్, మహేందర్, జీవేల్, కొండయ్య, పుర్రె మహేష్, దుర్గయ్య, మూర్తీత్, యాదయ్య, సన్నీ, సిద్ధిరాములు, నవీన్, గిరి, జాన్, రమేష్, అశోక్, అనూక్, రాజు, ఎల్లమ్, శ్రీకాంత్, ప్రతీష్, మధు, ఏసు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పుర్రె ప్రభాకర్

దేశంలోనే అంగన్‌వాడీలకు అధిక వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : దేశంలోనే అంగన్‌వాడీలకు అధిక వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రమని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాలకు సంబంధించిన 104 మంది అంగన్‌వాడీ టీచర్లు, 76 మంది హెల్పర్లకు ఆయన అపాయింట్ ఆర్డర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 5111 అంగన్‌వాడీ టీచర్లు, అయా పోస్టులు వెంటనే భర్తీ చేయడానికి కెబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంగన్‌వాడీల ప్రజా సేవలను పని తీరును గుర్తించి వేతనాలు పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ఏడాది అక్టోబరులో 30 శాతం పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని త్వరలో అమలుచేస్తామన్నారు. డిసెంబర్

అంగన్‌వాడీలకు నియామకపత్రాలు అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

నుంచి పెంచిన వేతనాలు ఖాతాలలో పడతాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీల వేతనాలను 2018లో ఒక సారి పెంచితే టిఆర్ఎస్ సర్కారు 3 సార్లు పెంచిందన్నారు. బిజెపి పాలిత గుజరాత్‌లో 7 వేల 800 ఉండగా ఉత్తరప్రదేశ్‌లలో 8 వేలు ఇస్తున్నారని తెలి పారు. అరకొర సౌకర్యాలు,అగౌరవంగా నడిచే అంగన్‌వాడీలకు పక్కా భవనాలు, స్కూల్స్ లోకి మార్చి మరింత గౌరవం పెంచాలని సిఎం కెసిఆర్ ఆలోచిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జిల్లా కేంద్రంతోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని 242 మంది లబ్ధిదారులకు రూ.77 లక్షల 93 వేల 500 సిఎం ఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందించారు. చెక్కులను బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, చిన్నకోడూరు సర్పంచ్ ఉమేష్, నంగునూర్ ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, టిఆర్ఎస్ నాయకులు అడ్డగట్ట శేఖర్, వజీర్, కొండం రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో వ్యాపారాలకు బహిరంగ వేలం

పాపన్నపేట, నవంబరు 30, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయానికి వేలంపాట ద్వార 2 కోట్ల 87 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. మంగళవారం ఆలయంలో ఏడాదిపాటు వ్యాపారాలు చేసుకునేందుకు బహిరంగ వేలం నిర్వహించాగా 2 కోట్ల 87 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఆలయ ఇఒ సార శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రజలు వేలంపాటలో పనులను కైవశం చేసుకున్నారన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఇష్టారీతిగా టెంకాయలను, పూజా సామాగ్రిలను అమ్మకూడదని, భక్తులు రాతపూర్వకంగా వ్యాపారులపై ఫిర్యాదు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు వెంకటేశం, మనోహర్, మోహన్‌రావు, యాదయ్య, బాగారెడ్డి,

-వేలంలో ఆలయానికి 2 కోట్ల 87 లక్షల రూపాయల ఆదాయం

వేలం పాట నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు, ఆలక కమిటీ చైర్మన్

పెంటయ్య, శ్రీనివాస్‌రావు, సాయిలు, భూషణం, ఆలయ సిబ్బంది సూర్యశ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మహేష్, యాదగిరి, నరేస్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బహుమతులను అందిస్తున్న డీఈవో రమేష్‌కుమార్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి : డిఇవో

మెదక్, నవంబర్ 30, ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలోని ఆదర్శ పాఠశాలలో మండలస్థాయి టీఎల్ఎమ్ మేళా నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలన్నారు. ఆట,పాటల రూపంలో విద్యను భోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాను పరిశీలించారు. ఈ ప్రదర్శనలో సూరారం కాంప్లెక్స్ పరిధిలోని సూరారం ప్రాథమిక పాఠశాలకు మొదటి బహుమతి రాగా, చందంపేట ప్రాథమిక పాఠశాలకు రెండవ బహుమతి లభించింది. అలాగే చిన్నశంకరంపేట కాంప్లెక్స్ పరిధి పట్టణంలో ప్రాథమిక పాఠశాలకు మొదటి బహుమతి, మల్లుపల్లి ప్రాథమిక పాఠశాలకు రెండవ బహుమతి లభించింది. మిర్జాపల్లి కాంప్లెక్స్ పరిధిలో చెన్నాయిపల్లి ప్రాథమిక పాఠశాలకు మొదటి బహుమతి, అంబాజీపేట ప్రాథమిక పాఠశాలకు రెండవ బహుమతి, మడూర్ కాంప్లెక్స్ పరిధిలోని శాలీపేట ప్రాథమిక పాఠశాలకు మొదటి బహుమతి, వెంకట్ ప్రాథమిక పాఠశాల రెండవ బహుమతులకు ఎంపీక కాగా విజేతలకు ఆయన బహుమతులను అందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వోరుగంటి

బెజ్జంకి, నవంబర్ 30, ప్రభాతవార్త: మండలపరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన బండిపల్లి రాజేశంగౌడ్ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా బుధవారం రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు వోరుగంటి అనంద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. అయన వెంట ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

బిజెపి మండల కార్యవర్గ సమావేశం

మెదక్, నవంబర్ 30, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భాజాపా అధికారంలోకి రావడం ఖాయం అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివ రించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు అశోక్‌కుమార్, దశరథం,శంకర్, నరేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

శివ్వంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం బుధవారం రాంరెడ్డిబావి గ్రామంలో వైభవంగా జరిగింది. సామల నవనీత అంజిరెడ్డి 18వ శబరిమల యాత్రను పురస్కరించుకొని అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజా మహోత్సవాన్ని నిర్వహించారు. గణపతి పూజ, సుబ్రమణ్య స్వామి పూజతో పాటు అభిషేకం, పంచామృతాలతో అయ్యప్ప స్వామికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పట్నం పద్మారెడ్డి, సామల మహిపాల్‌రెడ్డి, సామల దామోదర్‌రెడ్డి, ఇసుగారి మల్లేష్, ఇసుగారి అరుణ్, బోళ్ల ఆంజనేయులు, నర్సారెడ్డి, బోళ్ల భిక్షపతి, కె. సత్యనారాయణగౌడ్, వజ్జ శ్రీనివాస్, కొత్తపల్లి నాగరాజులతో పాటు హాజరైన ప్రముఖులలో నీలం మధు ముదిరాజ్, దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ఉన్నారు.

గౌరారం గ్రామంలో...

వర్గల్, నవంబరు 30 (ప్రభాతవార్త): మండలంలోని గౌరారం గ్రామంలో అయ్యప్పస్వాములు మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరిహరన్‌నాయర్ గురుస్వామి చేతులమీదుగా నిర్వహించినట్లు అయ్యప్పస్వాములు తెలిపారు. అయ్యప్ప మహాపడిపూజలో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకం, అలంకరణ, సహస్ర నామార్చన, భక్తి పాటలు నిర్వహించగా గ్రామంలో అయ్యప్ప నామస్మరణ మారుమ్రోగింది. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మహా పడిపూజకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వీక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్పస్వాములు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో...

మెదక్, నవంబర్ 30, ప్రభాతవార్త: అయ్యప్ప నామస్మరణతో బుధవారం చిన్నశంకరంపేట పద్మనాభ స్వామిగుట్ట ప్రాంతం మార్మోగింది. మండల కేంద్రంలోని అయ్యప్ప గుడి వద్ద అంబాజీపేట గ్రామానికి చెందిన సాన లక్ష్మణ్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ నిర్వహించగా ఆయా గ్రామాల గురు స్వాములచే వినాయక స్వామి,సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప స్వామి, విగ్రహాలకు పంచామృతాభిషేకం చేశారు. అనంతరం 18 మెట్లపై ప్రత్యేక పూలతో అలంకరించి పడిని వెలిగించారు. అయ్యప్ప స్వాముల శరణుగోషతో గ్రామం మారు మ్రోగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని వీక్షించడానికి ఆయా గ్రామాల స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్నదానం ఏర్పాటు చేశారు.

అయుత చండీ యాగంలో మంత్రి దంపతుల ప్రత్యేక పూజలు

సిద్దిపేట రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని వేములవాడ కమాన్ సమీపంలో పది రోజులుగా శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామిజీ ప్రత్యేక పర్యవేక్షణలో జరుగుతున్న శ్రీకృష్ణ కాల చక్రం, అయుత చండీ, అతి రుద్రయాగంలో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులు రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ దంపతులు కడవెర్గు మంజులరాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చవితజవేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాలసాయిరాం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



ఆయుత చండీ యాగంలో పూజలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు దంపతులు

రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆరు ప్రాజెక్టుల ఎంపిక

-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్30 ప్రభాతవార్త: జాతీయస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు మెదక్ జిల్లా నుంచి ఆరు ప్రాజెక్టులు ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 30వ జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 95 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో ఆరు ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 10వ తేదీన నాట్కో హైస్కూల్ రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని, ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో రాణించాలని కొనియాడారు. 1.నాగవర్ధన్ జెడ్పీహెచ్ఎస్ సర్ధన, 2. రుశాలి విష్ణు హైస్కూల్ నర్సాపూర్, 3.తేజస్విని గీత హైస్కూల్

మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

తూప్రాన్, 4. రాఘవేంద్ర జెడ్పీహెచ్ఎస్ కౌడిపల్లి, 5. నాగవైష్ణవి సిద్ధార్థ రూరల్ హైస్కూల్ మాచవరం, 6. శ్రీసాయి హాసిని గీతా స్కూల్ మంబోజిపల్లి. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ రాజిరెడ్డి, మండల విద్యాధికారి నీలకంఠం, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ అకడ మిక్ కోఆర్డినేటర్ ప్రభు, ప్రధానోపాధ్యాయురాలు రేఖ, న్యాయ నిర్ణేతలు డా. దినకర్, డా. విశ్వ నాథ్, గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మల్లన్న కళ్యాణానికి రావాలని మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

కొమురవెల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త: శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 18న జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవ కార్యక్రమానికి రావాలని కోరుతూ పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీ, ప్రధాన అర్చకులు బుధవారం హైదారాబాద్‌లో అయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో అలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డిఎంకు అపూర్వ స్పందన

మెదక్ అర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త: టీఎస్ ఆర్టీసీ మెదక్ డిపో వారు బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. యాదగిరిగుట్ట, వేములవాడలాంటి పుణ్య క్షేత్రాలకు బస్సులు నడిపించాలని మెదక్ నుండి మహేష్, లక్ష్మీనారాయణలు కోరారు. జహీరాబాద్‌కు పల్లె వెలుగు బస్సులు పెంచాలని, మెదక్ నుండి దూరాప్రాంతాల బస్సులు నడపాలని మెదక్ నుండి లక్ష్మీనారాయణ, యాదగిరిలు కోరారు. ఉదయం 7.00 గంటల తరువాత ఎల్లారెడ్డికి బస్సులు ఉంచాలని, ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుందని మెదక్ నుండి టీచర్ శ్రీకాంత్ కోరారు. ఉదయం 10.30 గంటల ఎక్స్‌ప్రెస్ జేబీఎస్ బస్సు తరచుగా రద్దు అవుతుందని, దాని వల్ల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందిన ఫిర్యాదులు, సలహాలు తప్పకుండా పాటిస్తామని డీఎం రవిచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పిఎం కిసాన్ పథకం ప్రక్షాళన కోసం కెవైసి : ఎవో

కొల్చారం, నవంబర్ 30 ప్రభాతవార్త: పిఎం కిసాన్ పథకం ప్రక్షాళన కోసం ఈకేవైసీ ప్రవేశపెట్టడం జరిగిందని మండల వ్యవసాయాధికారి శ్వేత కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంకా చేయించుకోని రైతులు ఆధార్‌కార్డులకు ఫోన్ నెంబర్లు లింక్ చేయించుకొని కేవైసీ చేయించుకోవాలన్నారు. ఇప్పటికే కేవైసీ చేయించుకున్న రైతులు´బ్బులు రాకపోతే బ్యాంకులోనూ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఒకే కుటుంబంలో ఒకే మొబైల్ నెంబర్‌లో ఇద్దరు, ముగ్గురు ఆధార్ కార్డులు లింక్ ఉన్నా ఈ కేవైసీ కాదన్నారు. 02/02/2019 తరువాత పట్టా పాస్‌పుస్తకం వచ్చిన రైతులు అనర్హులని తెలిపారు. ఒక రేషన్‌కార్డుపై ఉన్న భర్య భర్తల్లో ఒకరే అర్హులని, ఇన్‌కంట్యాక్స్ కట్టే ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులు, డాక్టర్స్, లాయర్స్, పెన్షన్‌దారులు, జెడ్పీ చైర్మన్ ఆపై మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులకు పీఎం కిసాన్ పథకం వర్తించదన్నారు. సీఎస్సీ సెంటర్లలో లేదా రైతుల మొబైల్ ఫోన్‌లలో స్వతహాగా ఆప్షె చేసుకున్న రైతులు సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ అధికారులను తప్పనిసరిగా సంప్రదించి అప్రూవ్ చేసుకోవాలని తెలిపారు.

మంజీరా విద్యాలయంలో ఘనంగా కలర్స్ డే

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 30, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపాలిటీలోని మంజీరా విద్యాలయంలో కలర్స్ డేను విద్యార్థిని, విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిత్యజీవితంలో ఉపయోగించే రంగులు వాటి ఉపయోగాల గురించి మరియు ఆ రంగులను కలిగి ఉన్న పండ్లు, కూరగాయలు అవి ఏవిధంగా ఉపయోగపడతాయో ఉపాధ్యాయులు వివరించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థిని, విద్యార్థులు పండ్లు, కూరగాయల వేషధారణలో వచ్చి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టి సురేష్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వాసవి, మౌనిక, మీనా, ప్రియాంక, ప్రసన్న, సుధాకర్, రామ్‌రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హరితహారం చెట్లు నరికివేత

వీరారెడ్డిపల్లిలో హరితహారంలో నాటిన చెట్లను నరికివేసిన దృశ్యం

రాయపోల్, నవంబరు 30, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటితే అవి వేపుగా పెరిగిన తరువాత కొందరూ అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండానే చెట్లను నరికివేస్తున్నారు. రాయపోల్ మండల పరిధిలోని విరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోనగిరి ఆంజనేయులు హరితహారంలో భాగంగా గ్రామంలోని వాటర్ ట్యాంకు దగ్గర సీసీ రోడ్డు ప్రక్కన నాటిన చెట్లను నరికివేసాడు. ఎలాంటి అనుమతులు లేకుండానే చెట్లను నరికివేసాడని, చెట్లను నరికివేసిన బోనగిరి ఆంజనేయులుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదేవ్‌పూర్, నవంబరు 30 (ప్రభాతవార్త): మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన బస్వరాజు నర్సింలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ సంఘం నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్

చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే రసమయి

ఉపాధి కల్పతరవుగా దాచారం : ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి, నవంబర్ 30, ప్రభాతవార్త : రానున్న రోజుల్లో చదువుకున్న యువతకు ఉపాధి కల్పిస్తూ ఉపాధి కల్పతరువుగా దాచారం గ్రామం మార బోతుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులో గల 124 సర్వే నంబరులో సుమారుగా 300 ఎకరాల భూమిని ప్రభుత్వం పలు పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సేక రించగ పరిశ్రమల కల్పనలో భూమిని కోల్పోయిన భూ నిర్వాసితులకు బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మొదటి దశలో భాగంగా 20 మంది లబ్దిదారులకు 7 కోట్ల 32 లక్షల విలువ గల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుతో ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని, పరిశ్రమ లకు అనుగుణంగా గ్రామంలో అన్ని రకాల మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భూ నిర్వాసితులకు మూడు దశల వారిగా పూర్తి పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు లింగాల నిర్మాల, కనగండ్ల కవిత, పెంటమీదీ శ్రీనివాస్‌గౌడ్, తహశీల్దార్ విజయప్రకాష్‌రావు, నాయకులు పాకల మహిపాల్‌రెడ్డి, కె.రాజయ్య, తిరుపతి, దీటి రాజు, బాలనర్సు, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆత్మ కమిటీ డైరెక్టర్లు

ఆత్మకమిటీ డైరెక్టర్లను అభినందిస్తున్న మంత్రి హరీష్‌రావు

కొండపాక, నవంబర్ 30, ప్రభాతవార్త: కొండపాక మండల ఆత్మకమిటీ డైరెక్టర్లు సున్నం భాస్కర్, లగిశెట్టి కనకయ్య, చెప్పాల చిరంజీవి, పాల శంకర్, మంతూరి రాములు, కనకయ్య, అరుట్ల కనకరాజులు బుధవారం సిద్దిపేట పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీష్ రావును కలిశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు నూతనంగా నియా మకమైన ఆత్మకమిటీ డైరెక్టర్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతన వ్యవసాయ పద్ధతులను గ్రామా ల్లోకి తీసుకెళ్లి వ్యవసాయంలో అధిక లాభాలు పొందే విధంగా చేయాలని సూచించారు. నూతనంగా నియామకమైన డైరెక్టర్లు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నూనె కుమార్‌యాదవ్, దేవిరవీందర్, రాగ్యల దుర్గయ్య, రవీందర్, కిరణ్, శ్రీనివాస్, ఐలయ్య, గంగాధర్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వం

-టిపిసిసి డెలిగేట్ సభ్యుడు జశ్వంత్‌రెడ్డి

ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న జశ్వంత్‌రెడ్డి

గజ్వేల్, నవంబరు 30 (ప్రభాతవార్త): సిఎం కెసిఆర్ పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారని టిపిసిసి డెలిగేట్ సభ్యుడు జశ్వంత్‌రెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు జశ్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి పోర్టల్ వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేయాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసినట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఆయన వెంట ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి.అజ్గర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రవిగౌడ్, నాయకులు మామిడాల శ్రీనివాస్, బూర్గుపల్లి కృష్ణారెడ్డి, నర్సంపల్లి నాగరాజు, పర్శరాంయాదవ్, సుదర్శన్, నాగరాజు, దేవేందర్, రవి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్

నంగునూర్, నవంబర్ 30, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ అసుపత్రిలో అందిస్తున్న ఉచిత వైద్య సేవ లను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం నంగునూర్ సామాజిక అరోగ్య కేంద్రంలో వ్యాసెక్టమి అపరేషన్‌శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ అసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంలో అన్ని రకాల సర్వీసుల్లో భాగంగా పురుషులకు కోత లేకుండా 22 మందికి వ్యాసెక్టమి అపరేషన్‌లు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ యాకూబ్‌పాష, రజిని, డాక్టర్లు వెంకటేష్, రంజిత్, మహ్మద్ జాకీర్‌హుస్సేన్, సత్యనారాయణ, హేమ లత, భూమక్క, పద్మబాయి, మల్లేశం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శానిటరీ కిట్ల పంపిణీ

కొండపాక, నవంబర్ 30, ప్రభాతవార్త : కొండపాక జిల్లా పరిషత్ బాలి కల ఉన్నత పాఠశాలలో బుధవారం హైదారాబాద్‌లోని బేగంపేట సత్య సాయి సేవా సమితి అధ్వర్యంలో బాలికలకు 50 వేల విలువైన సానిటరీ కిట్లను సేవా సమితి సభ్యులు సాయికుమార్ అందజేశారు.సర్పంచ్ చిట్టి మాధురి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిగత పరిశు భ్రత కూడా ఎంతో అవసరమన్నారు. జాగ్రత్తలు తూచా తప్పకుండా పాటిస్తే అభివృద్ధితో పాటు అరోగ్యంగా ఉంటారన్నారు. సత్యసాయి సేవా సమితిని అమె అభినందించారు. అయుర్వేద వైద్య డాక్టర్ రజిని మాట్లాడారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ రాములు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు హారతి, రామస్వామి, మహేందర్‌రెడ్డి, నిర్మల, కనకయ్య, వైద్య సిబ్బంది శివప్రసాద్,సంధ్య, రమేష్ పాల్గొన్నారు.

రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీ చేసుకోవాలి

దౌల్తాబాద్, నవంబర్ 30 ప్రభాతవార్త :

సుల్తాన్‌పూర్ గ్రామంలో బుధవారం ఏడీఏ శంకర్ రాథోడ్ రైతులతో మాట్లాడుతూ రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీ చేసుకోవాల న్నారు.పీఎం కిసాన్ అమౌంట్ రానివాల్లు తమ యొక్క ఆధార్ కార్డులకు మొబైల్ నంబర్‌ను లింక్ చేసుకోవాలని అలాగే బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్‌కా ర్డ్‌ని లింక్ చేస్తే డబ్బులు పడతాయని ఈకేవైసీ చేసుకొని రైతులు డిసెంబర్ 15వ తేదీలోపు రైతులందరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అన్నా రు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడ్డప్ప,క్లస్టర్ ఏఈఓ నిఖిల్ కుమార్, రైతులు జగతిఅశోక్,కృష్ణయ్య, కాశప్ప, బాలు, బాలకిష్టప్ప, హన్మంతు, రాములు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌ను విమర్శించే హక్కు బిజెపి నేతలకు లేదు

-దుబ్బాక ఎమ్మెల్యేగా కేంద్రం నుంచి ఎన్ని నిధులు తీసుకొచ్చావు
-నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు
-రఘునందన్‌రావుపై మండిపడ్డ వంటేరు

మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబరు 30 (ప్రభాతవార్త):

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపి అరవింద్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావులకు సిఎం కెసిఆర్‌ను విమర్శించే స్థాయి లేదని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు చేస్తున్న పాదయాత్రలు దేనికోసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు మీరు పాదయాత్ర చేస్తారా, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు పాదయాత్రలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్‌టిపి అధ్య క్షురాలు షర్మిల ఏ రాష్ట్రంకు చెందినదని, ఈ రాష్ట్రా నికి ఆమె అవసరాలు లేవని గుర్తుచేశారు. సిఎం కెసిఆర్‌పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహిం చేదిలేదని హెచ్చరించారు. దుబ్బాకలో ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందన్‌రావు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తెచ్చి దుబ్బాక ప్రాంతాన్ని అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. కేంద్రం ఇస్తుందన్న ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం పన్నుల ద్వారా అందిస్తున్న నిధులేనని, నరేంద్రమోడి జేబు లో నుంచి ఇవ్వడంలేదని విమర్శించారు. సిఎం కెసిఆర్‌ను విమర్శించే ముందు ఒల్లు దగ్గర పెటు కొని మాట్లాడాలన్నారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు పిచ్చి కుక్కలను తరిమికొట్టినట్లు మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. దమ్ముంటే తెలంగాణకు రావాల్సిన బయ్యారం ఉక్కు, కోచ్‌ఫ్యాక్టరీ, ట్రైబల్స్ యూనివర్సిటీ ఎక్కడ పోయిందని తెలంగాణ బిజెపి నాయకులను ప్రశ్నిం చారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుందని, దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రాన్ని తయారుచేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఇక నుండి అయినా బిజెపి, కాంగ్రెస్, వైఎస్ఆర్‌టిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, టిఆర్ఎస్ నాయకులు ఖాజా విరాసత్‌అలీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ హన్మంత రెడ్డి, గుంటుకు రాజు, సమీర్, చీర్ల మల్లేష్ యాదవ్, టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, కిషన్‌రెడ్డి, అహ్మద్, వైద్యులు చంచల్ భారతి, సాంబశివ, రాజు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలి

బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్

మాట్లాడుతున్న మనోహర్‌యాదవ్

గజ్వేల్, నవంబరు 30 (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టడంతో పాటు నిరుద్యోగ భృతి చెల్లించాలని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవా రం గజ్వేల్ పట్టణంలోని ఐటిసి కార్యాలయం ఎదుట పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువ కులు పోరాడి బలిదానాలతో సాధించుకున్న తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు నుండి నేటి వరకు ఉద్యోగ నియామకాలు జరుపకపోవడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం ఇస్తా నని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిఆరోపించారు. ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామంటూ నోటిఫికేషన్లు జారీచేసి సంవ త్సరం అవుతున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క ఉద్యోగ నియామకం జరగలేదని, నియామకం జాప్యం వల్ల నిరుద్యోగులు, విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో, ప్రైవేట్ హాస్టళ్ళలో ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి 48 నెలలు అవుతుందని, వారికి ఒక్కొక్కరికి నెలకు రూ.3016 చొప్పున వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ బాలరాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్‌కె.యాదవ్, బిజెపి జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఉప్పల మధుసూదన్,ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్,మండల ప్రధాన కార్యదర్శులు పంజాల అశోక్‌గౌడ్, పెండ్యాల శ్రీనివాస్, బిజెవైఎం జిల్లా కార్యవర్గసభ్యుడు మఠం మహిపాల్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి కాశమైన డిల్లీ నవీన్, బిసి మోర్చా పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్, బిజెవైఎం నాయకులు రాజేష్, రోహిత్ ఉన్నారు.

నాగారం పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి : చైర్మన్ చంద్రారెడ్డి

నాగారం నవంబర్ 30,ప్రభాతవార్త :

నాగారం పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కోరారు.బుధవారం ఉదయం పురపాలక సం ఘం కార్యాలయంలో చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పట్టణంలోని వివిధ వార్డుల లో సుమారు 90లక్షలో పలు అభివృద్ధి పనులకు తీర్మానించి ఆమోదించా రు.ఈ సందర్భంగా చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ...నాగారం పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నిధుల సమీకరణ కోసం కృషి చేస్తున్నానని ఇందుకు కౌన్సిలర్లు అందరూ సహకరించాలని కోరా రు.మంచి నీటి సమస్య తీర్చుటకు ప్రత్యేక చొరవ తీసుకుని పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులను ఆదే శించారు.ఈ సమావేశంలో కమిషనర్ వాణిరెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లే ష్ యాదవ్,మేనేజర్ చంద్రశేఖర్ ,డిఈ రఘు,కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అభేత్ ఫియా దర్గాలో గంధం కార్యక్రమం

కోట్‌పల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త;

మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఉన్న అభేత్ ఫియా దర్గాలో మంగళవారం రాత్రి ఎనిమిది గంటలకు ఘంధం కార్యక్రమంలో పాల్గొని వికా రాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ మైనార్టీ నాయకులతో కలిసి దట్టిలు కప్పి మొక్కులు తీర్చుకున్నారు. ముస్లిం మతపెద్దలు ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు, కార్యక్రమంలో కోట్‌పల్లి టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్, మండల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్‌గౌడ్, జిన్నారం ఎంపీ టీసీ బందయ్య, మైనోద్దిన్,తదితరులు పాల్గొన్నారు.

నేడే మంత్రి మల్లారెడ్డి రాక

నాగారం నవంబర్30,ప్రభాతవార్త : నాగారం మున్సిపల్ చైర్మన కౌకుం ట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించు టకు మంత్రి చామకూర మల్లారెడ్డి నేడు రానున్నాడని చైర్మన్ ఒక ప్రకట నలో తెలిపారు.కార్మిక మంత్రి మల్లారెడ్డి సహకారంతో నాగారం మున్సి పాలిటీ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ ప్రారంభోత్స వ కార్యక్రమానికి కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,నాయకులు హాజరై అభి వృద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.

నూతన మండలంగా అక్బర్‌పేట భూంపల్లి

ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), నవంబర్ 30, ప్రభాతవార్త:

అక్బర్‌పేట భూంపల్లి నూతన మండలాన్ని ప్రారంభించుకోవాడం సంతోషంగా ఉందని మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం నూతన మండం లోని చిట్టాపూర్ గ్రామం నుండి మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి బైక్ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్‌లో నియోజకర్గ టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గతంలో సిద్దిపేట జిల్లాలో నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభానికి సిఎం కేసీఆర్ వచ్చినప్పుడు స్వర్గీయ ఎమ్మెల్యే రామలింగారెడ్డి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, బక్కి వెంకటయ్య కలసి అక్బర్‌పేటభూంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరడంతో సిఎం కెసిఆర్ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతోనే నేడు నూతన మండాలాన్ని ప్రారంభించుకోవాడం జరిగిందన్నారు. సిఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా లో గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూర్‌పల్లి, దుబ్బాక నియోజకర్గంలో అక్బర్‌పేట భూంపల్లి, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట మం డలాలనుప్రారంభించుకోవాడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏ మంచి కార్యక్రమం చేసినా బిజెపి బొమ్మ పెట్టమనడంకన్నా రూ.400 నుంచి 1200 వదరకు ధర పెంచిన సిలిండర్‌పై, రూ.50 ఉన్న లీటర్ పెట్రోల్, డీజిల్‌ను 100కు పైగా పెంచిన బంక్‌ల్లో మోడి బొమ్మ పెట్టుకోమని సూచించారు. చేనేత కార్మికులపై జిఎస్‌టి వేసిన ఘనత కూడా బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బోరు బాయిలకాడ మీటర్లు పెట్టుమని ఎక్కడ చెప్పామన్న బిజెపి నాయకులు తెలంగాణకు వచ్చె రూ.6 వేల కోట్లును బిజెపి ఎందుకు అపిందని ప్రశ్నించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బోరు బాయిల కాడ మీటర్లు పెట్టుడు నిజం కాకాపోతే తెలంగాణ రాష్ట్రానికి వచ్చె రూ.6వేల కోట్టును ఎందుకు ఆపారో తెలంగాణ ప్రజలకు సమాధనం చెప్పాలన్నారు. మోటర్లకాడ మీటర్లు పెట్టె రాష్ట్రలకు రూ. 6 వేల కోట్లను బిజెపి ప్రభుత్వం ఇస్తున్న సిఎం కేసీఆర్ గొంతుకలో ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ రైతులకు అన్యాయం జరగనియ్యనని బోరుబాయిల కాడ మీటర్లు పెట్టనుగాకా పెట్టనన్నారు. బోరుబాయిల కాడ మీటర్లు పెట్టనందుకే తెలంగాణకు కేంద్రం నుండి వచ్చె నిధులను బిజెపి ఇవ్వడం లేదన్నారు. రైతులకు ఉచితంగా కరెంట్‌నిఇస్తుంది కేవలం సిఎం కేసీఆర్ కాబట్టి ఉచిత కరెంట్‌ని జీర్ణంచుకోలేని బిజెపి తెలంగాణకు రావల్సిన నిధులను ఇవ్వడం లేదన్నారు.

కాళేశ్వరం ప్రాజేక్ట్‌తో రైతులకు ఏమి మేలు లేదనడం చాల సిగ్గుచేటని, 10 సంవత్సరా లకు ఇక్కసారి కూడవెళ్లి వాగులో నీరు ఉండేదని కాని ఇప్పుడు కాళేశ్వరం ప్రాజేక్టుతో కూడవెళ్లి వాగు లో నీరు నిండు కుండాలా పారుతు రైతులు ఎల్ల ప్పుడు పంటలు పండించుకుంటున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే బిజెపి పాలిత ప్రాంతం మహారాష్ట్ర ప్రాంతంలోని ధర్మబాద్, బీలోలీ తాలుకాలకు చెందిన 25 మంది గ్రామాల సర్పంచులు తెలంగాణలో సిఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను చూసి తెలంగాణ మంత్రిని కలసి వారి గ్రామాలను రాష్ట్రంలో కలపమని వెల్లడించారు. 2009 నవంబర్ 29 సిఎం కేసీఆర్ ఆమరణ నిరహార ధీక్ష చేపట్టి కేంద్రంలో ప్రకంపనలు పుట్టించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని, దీనిక ప్రతికగా ప్రతి యేట నవంబర్ 29న ధీక్ష దీవాస్‌గా నిర్వహించుకోవాడం జరుగతుందని గుర్తు చేశారు. తెలంగాణ ఉధ్యమంలో దుబ్బాక నియోజకవర్గ ప్రజలు చూపించిన పోరాట పటిమ తెగువను వచ్చె ఎన్నికల్లో చూపించి దుబ్బాకగడ్డపై గులాబి జెండా ఎగురవెయ్యలని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లా డుతూ సిఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే రఘునంధన్ రావుపై విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సి ఫారుక్ హుస్సేన్, జిల్ల జడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మ, వివిధ మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎఎంసి చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు, ఎంపిటిసిలు, గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి హరీష్ రావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

గజ్వేల్ నియోజకవర్గంలో 40 మంది వికలాంగుల ఎంపిక

గజ్వేల్, నవంబరు 30 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు కాళ్ళు, చేతులు కోల్పోయి ఇబ్బంది పడుతున్న వికలాంగుల కోసం ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా అత్యా ధునికమైన కృత్రిమ కాళ్ళు, చేతులు అమర్చే ఎంపిక కార్యక్రమాన్ని బుధ వారం సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. సుమారు 40 మంది వికలాంగులు కృత్రిమ కాలు అమర్చే ఎంపిక కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కొక్కరికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల చొప్పున కృత్రిమ కాలు లేదా చేతులు అమర్చ డానికి ఖర్చు అవుతుందని, 40 మంది వికలాంగులకు గుర్తించి వారికి కృత్రిమ కాళ్ళు, చేతులు అమర్చేవిధంగా కృషి చేస్తామన్నారు. నియోజక వర్గ పరిధిలోని కాళ్ళు, చేతులు లేకుండా ఇబ్బందిపడుతున్న వికలాంగు లను చూసి చలించిపోయి సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న వికలాంగులకు అయ్యే ఖర్చును వెనుకాడ కుండా యూరప్ దేశానికి చెందిన ఓఎస్ఎస్‌యుఆర్ కంపెనీకి చెందిన కృత్రిమ అవయవాలను ఉచితంగా అమర్చి వారు సాధారణంగా నడిచేవిధం గా చేస్తున్నారన్నారు. త్వరలో వికలాంగులకు స్కూటీలు, బ్యాటరీ ట్రై సైకిళ్ళు, వీల్ చైర్లు ఉపకరణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ హన్మంతరెడ్డి, గుంటుకు రాజు, చీర్ల మల్లేష్ యాదవ్, టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, కిషన్‌రెడ్డి, అహ్మద్, వైద్యులు చంచల్ భారతి, సాంబశివ, రాజు పాల్గొన్నారు.

రైతుల పట్ల చిత్తశుద్ధి లేని రాష్ట్ర ప్రభుత్వం

టిపిసిసి సెక్రటరీ భాస్కర్‌యాదవ్

నర్సాపూర్, నవంబర్ 30, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ నర్సాపూర్‌లో రైతుదీక్షను నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సెక్రటరీ గజ్జి భాస్కర్ యాదవ్ పాల్గొనగా అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, డెలిగేట్ సోమన్నగారి లక్ష్మీరవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. రైతుల విషయాల్లో మోసపూరిత వాగ్దానాలు చేశారని వారు మండిపడ్డారు. గతంలో రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చిన, ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. సిఎం కెసిఆర్ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఎక్కడా చేయలేదన్నారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయలేదని ఆరోపిం చారు. ధరణి లోపాలు తీసివేసి రైతులకు న్యాయం చేయాలని డిమా

బొమ్మరెడ్డి గూడెంలో నీటి కోసం క్యూకట్టిన ప్రజలు

బొమ్మరెడ్డి గూడెంలో తాగునీటి కటకట

సంగారెడ్డి, నవంబరు 30, ప్రభాతవార్త: మండలంలోని బొమ్మరెడ్డి గూడెంలో తాటునీటి కట్టకట ఏర్పడింది. గ్రామస్థులు తమ గొంతులను తడార్చుకునేందుకు నిత్యం పాట్లు పడాల్సి వస్తోంది. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యలు గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుంచి తాగునీటి కోసం తహతహ లాడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. తాగునీటి గోసను పంచాయితీ కార్యదర్శి నరేష్ దృష్టికి తీసుకుపోయినా నేనేమి చేసేందని చేతులెత్తేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మృతుడి కుటుంబీకులకు ఎమ్మెల్యేల పరామర్శ

మృతుడి కుటుంబ సభ్యలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నాగల్‌గిద్ద, నవంబరు 30, ప్రభాతవార్త: మండలంలోని కారముంగి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు చంద్రశేకర్ కుటుంబాన్ని నారాయణఖేడ్ శాసన సభ్యులు హమారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. చంద్రశేఖర్ 4 సంవత్సరాల తనయుడు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. చిన్నారి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం కారముంగి గ్రామానికి చేరుకుని చంద్రశేఖర్ నివాసంలో ఎమ్మెల్యే చంద్రశేఖర్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎమ్మెల్యే తన యుడు మహారెడ్డి రోషన్‌రెడ్డి, కల్హేర్ మండల జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, కరస్‌గుత్తి మాజీ సర్పంచన భీంరావు, సోషల్ మీడియా అధ్యక్షులు బాలాజీ, మండల మైనార్టీ అధ్యక్షులు పాషా పాల్గొన్నారు.

మండలంలోని న్యామతాబాద్‌లో..

న్యాల్‌కల్, నవంబరు 30, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో కానరాని లోకాలకు చేరిపోయిన వ్యక్తి కుటుంబాన్ని జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు బుధవారం పరామర్శించారు. మండలంలోని న్యామతాబాద్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డి తన భార్యతో కలిసి శుభ కార్యక్రమంలో పాల్గొని ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వస్తున్న తరుణంలో జహీరాబాద్-బీదర్ రోడ్డులో మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్ది వినాయక ఆలయ కమాన్ వద్ద అదుపు తప్పి కింద పడ్డారు. ప్రమాదంలో క్షతగాత్రులైన భార్య భర్తలను జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా సంజీవరెడ్డి మార్గ మధ్యలో తిరిగిరాని లోకాలకు చేరిపోగా భార్య ఈశ్వరమ్మ ఆస్పత్రిలో చికిత్స అందుకుంటోంది. సంజీవరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం న్యామతాబాద్ గ్రామానికి చేరుకుని సంజీవరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ నాయకులు బెర్ల నిరంజన్‌రెడ్డి, బిరేదార్ అప్పారావు పాటిల్, దేవదాస్, కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డి, పాండురంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిల్పకారుడు బస్వరాజ్‌కు గౌరవ డాక్టరేట్

న్యాల్‌కల్, నవంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామానికి చెందిన శిల్పకణాకారుడు, మూగజీవాల ప్రేమికుడు హోతి బస్వరాజ్‌కు అరుదైన గౌరవ దక్కింది. శిల్పకళలో గత 23 సంవత్సరాలుగా సేవలందించడంతో పాటు మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామంలో ప్రతి సంవత్సరం కొనసాగే హర్షత్ పీర్‌గైబ్ సాహెబ్ జారత ఉత్సవాల్లో ఆదివారం నిర్వహించే పశువుల జాతరకు చేరుకున్న మూగజీవాల్లో మేలైన వాటిని ఎంపిక చేసి ఆ పశువులను సాకిన రైతులకు తన వంతుగా గత దశాబ్ద కాలానికి పైగా బహుమతులు అందిస్తూ బస్వరాజ్ ప్రోత్సాహిస్తూ వస్తున్నారు. డేస్ప్రింగ్ క్రిష్టియన్ యూనివర్సిటీ వారు ఆయా రంగాల్లో సేవలందిస్తున్న 20 మందికి డాక్టరేట్ అవార్డులను ప్రధానం చేశారు. కర్ణాటకలోని బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో హోతి బస్వరాజ్‌కు యూనివర్సిటీ కులపతి, ప్రొఫేసర్లు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. న్యాల్‌కల్ మండలానికి చెందిన వ్యక్తికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలుసుకున్న న్యాల్‌కల్ గ్రామస్థులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు బస్వరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గురువుల ఆశీర్వచనాలు, స్నేహితుల ప్రోత్సాహం మూగంగానే తనకు డాక్టరేట్ బిరుదు వరించిందని బస్వరాజ్ ప్రభాతవార్తకు వివరించారు.

గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

సంగారెడ్డి టౌన్, నవంబరు 30, ప్రభాతవార్త: గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని బుధవారం సాయంత్రం పోలీసులు కనుకొన్న సంఘటన పట్టణ శివారులోని తాళ్లపల్లి గ్రామ శివారులో కనుగొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో తాళ్లపల్లి గ్రామ శివారులోని మంజీరా నది వైపు పోయే మట్టి రోడ్డు పక్కలో గుర్తు తెలియని యువకుడు (30 నుంచి 35 సంవత్సరాలు) ఉంటుందన్నారు. మృతదేహంపై డ్రాయర్ మాత్రమే ఉందన్నారు. ఎడమ కాలుకునల్లని దారం, కుడి చేతికి ఎర్రని దారం ఉందన్నారు. మృతదేహాన్ని గుర్తు పట్టిన వారు 8712646746 లేదా 8712646719లకు సమాచారం అందించాలని ఎస్ఐ వివరించారు.

డిప్లామా ప్రోగ్రామ్స్ ప్రవేశాలు ప్రారంభం

బెంగళూరుని అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం స్పష్టమైన సామాజిక ప్రయోజనంతో ఏర్పాటు చేయబడింది. విద్యలో డిప్లొ మా ప్రోగ్రామ్‌ల కోసం ప్రవేశాలను ప్రారంభించింది. టీచర్లు, ఎడ్యుకేషన్ ప్రాక్టీషనర్ల కోసం డిజైన్ చేయబడ్డ డిప్లొమా ప్రోగ్రా మ్‌లు, ప్రోగ్రామ్‌లో నమోదు చేసేటప్పుడు పార్టిసిపెంట్‌లు తమ ప్రస్తుత పని, ఉపాధిని కొనసాగించేందుకు దోహదపడుతు న్నా యి. సబంధిత అనుమతులకు లోబడి భోపాల్‌లోని అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం జూలై 2023 విద్యా సంవత్సరం నుంచి పని చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

జమ్గి (బి) గ్రామాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ ఏడి

కంగ్టి, నవంబర్ 30, ప్రభాతవార్త: కంగ్టి మండల పరిధిలోని జమ్గి (బి) గ్రామంలో వ్యవసాయ శాఖ ఏడి కరుణాకర్‌రెడ్డి బుధవారం నాడు పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడువు ముగింపులోపు పీఎం కిసాన్ ఈ కేవైసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న 79 మంది పెండింగ్ లీస్ట్ వివరాలను రైతులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కేవైసి మండలంలో 1400 మంది రైతులు చేసుకోవాల్సి ఉందని తెలిపారు. అనంతరం గ్రామశివారులోని పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ చారి, ఏఈఓ సంధ్యారాణి, రైతుబంధు అధ్యక్షులు భూమిరెడ్డి, రైతులు దత్తు తదితరులు పాల్గొన్నారు.

సానుకుల నిబద్ధతను ఏర్పరచుకున్న ఏడబ్ల్యూఎస్

ఏడబ్ల్యూఎస్ 2030 కల్లా అదివాడే ఎక్కువ నీటిని సంఘాలకు పంపాలనే సానుకూల నబద్ధతను ఏర్పర్చుకుంది. ఏడబ్ల్యూఎస్ వాటర్ సహాయం సంవత్సరానికి సుమారు 650 లీటర్ల నీటిని ఏపి, తెలంగాణ సంఘాలకు నిరతంతరాయంగా అందిస్తుంది. ఈ సందర్భంగా ఏడబ్ల్యూఎస్ సీఈఓ మాట్లాడుతూ నీటి కొరత అనేది ప్రపంచంలోనే అతిపెద్ద సమస్య అన్నారు. అందరికీ నీటిని అందుబాటులోకి తేవడానికి మనకు నీటిని నిల్వ చేయడా నికి వాటిని అమూల్యమైన వనరుగా వాడుకోవడానికి మనకు విభిన్న ఆధునిక పద్ధతులు అవసరమన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం దేశంలోనే అగ్రగామి

రాష్ట్రచేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 30,ప్రభాతవార్త: దేశంలో ఏక్కడలేని సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి,అమలుచేసిన ఘనత తెలంగారాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మేన్ చింత ప్రభాకర్ అన్నారు. బుదవారం సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామం పరిధిలో, నిర్మించిన రెండుపడకల గదులను,లబ్దిదారులకు గృహప్రవేశాలు చేయించి వారికి, పట్టాస ర్టిఫికెట్లు అంజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ఏర్పాటు అనంతరం తక్కువ సమయంలో,ఎక్కువ అబివృద్ధిని సాధించడం ముఖ్యమంత్రి కెసిఆర్‌కే సాధ్యమైందని అన్నారు. రాష్ట్రంలో ఆమలవుతున్న మిషన్‌భగీరథ పథకం ప్రపంచ గుర్తింపు పోందిందని గుర్తుచేశారు.రాష్ట్రంలో ఆమలవుతున్న సంక్షేమపథకాల గురించి వివరించారు. ఇండ్లులేని అర్హులైన వారందరికి ఇండ్లు సమకూర్చలనే దృడసంకల్పంతో డబుల్‌బెడ్‌రూప్‌ల నిర్మాణం చేపట్టడం జరిగిదని అన్నారు. ఇకముందు అర్హులైన వారికి,సోంత ఇంటి స్థలాలు ఉంటే, ఇంటినిర్మాణం కొరకు మూడూలక్షలు రాష్ట్రప్రభుత్వం ఇవ్వనుందని అన్నారు.సంగారెడ్డి మున్సి పాలిటి,ఫసల్‌వాది, కుల బ్‌గూర్ గ్రామలకు సంబందించి 329 మంది లబ్దిదారులకు ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని చింత ప్రభాకర్ అన్నారు.త్వరలోనే రోడ్ల నిర్మాణాలకు ఆవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్‌లు పోందిన లబ్దిదారులు, తమ పరిసరాలను,వీధులను శుభ్రంగా ఉంచి, ఆదర్శకాలనిగా నిలపాలని అన్నారు. ఇండ్లు రాని,వారు అందోళన చెందవద్దని, రెండవ విడతలో మంజూరయ్యే ఇండ్లు మంజూరులో వారికి, మొదటి ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

డబుల్‌బెడ్‌రూమ్‌లను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రస్తుతం ఇండ్లు పోందిన వారిలో అనర్హులు ఉంటే,పిర్యాదు చేయవచ్యునని వారిపై విచారణ జరిపి ,అనర్హులు ఉంటే,వాటిని నిలిపివేస్తామని అన్నారు. నూతన ఇండ్లలో ఏమైన అసంపూర్తి పనులు ఉంటే, సంబందిత అధికారులు వారంలోగా పూర్తి చేస్తారని కలెక్టర్ అన్నారు.శాసన మండలి చైర్మేన్ యాదవరెడ్డి మట్లాడుతూ రాష్ట్రంఏర్పాటు అనంతరం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్రంను అబివృద్ధిలో ఆగ్రగామిగా నిలిపారని అన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుతో ప్రదానిపదవికి,ముప్పు ఉందని భావించిన బిజెపి, ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. డిసిసిబి ఉమ్మడిజిల్లా వైస్ చైర్మేన్ పట్నం మానిక్యం మాట్లాడుతూ, డబుల్‌బెడ్‌రూమ్ సముదాయాలలో ఆవసరమైన మౌలిక సముదాయాలకు ఫసల్‌వాది గ్రామపంచాయతీ తరపున చేస్తామని అన్నారు. కార్యాక్రమంలో జిల్లా పరిషత్ చైర్మేన్ మంజూశ్రీజయపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మేన్ బొంగుల విజయలక్ష్మిరవి, వైస్‌చైర్మేన్ లతావిజేందర్‌రెడ్డి, సిడిసి చైర్మేన్ బుచ్చిరెడ్డి,ఫసల్‌వాది, కుల బ్‌గూర్ సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, టిఆర్ఎస్ నాయకులు విజేం దర్‌రెడ్డి, నర్సింలు, ముస్తాపా పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరువు, నవంబరు 30, ప్రభాతవార్త: భూసమస్యల పరిష్కారానికి టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని కర్ధనూరు గ్రామంలో బుధవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం కోసం రైతుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధరణి పోర్టల్‌ను అమలులోకి తెచ్చారని, 90 శాతం భూ సమస్యలు ధరణితో పరిష్కారం అయ్యాయని గుర్తు చేశారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు పరిష్కారానికి గురికాకుండా ఉన్నాయని, అలాంటి సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పరమేష్, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఎస్టీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి కాశీనాథ్ భూమిపూజ

ఎస్టీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

అల్లాదుర్గం, నవంబర్ 30, ప్రభాతవార్త: అల్లాదుర్గం మండలం మందాపూర్ గ్రామంలో ఎస్టీఎఫ్ నిధులనుండి 5 లక్షల రూపాయలతో చౌటాక్ గిరిజన తాండలో నూతనంగా ఎస్టీ కమ్యూనిటీ హాల్‌కు బుధవారం టెలికమ్ అడ్వైజర్ డి కాశీనాథ్ భూమిపూజ చేశారు. ప్రభుత్వం గిరిజనులు ఒకచోట సమావేశం అయ్యేందుకు గాను ప్రభుత్వం నుండి ఈ నిధులతో కమ్యూనిటీహాల్ నిర్మాణం చేసుకోవాలని, ఈ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తిఅయితే గిరిజనులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు దశరథ్, సర్పంచ్ రంజిత్, నాయకులు చంద్రశేఖర్, శివరాం, అశోక్ గౌడ్, సీతానగర్ పవన్, గిరిజన తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేద్దాం-బిజెపిని అధికారంలోకి తెద్దాం

-బిజెపి ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఆలె భాస్కర్

న్యాల్‌కల్, నవంబరు 30, ప్రభాతవార్త: భారతీ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తూ తెలంగాణలో పార్టీకి అధికారంలోకి తీసుకువచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్ అన్నారు. బుధవారం బిజెపి మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌రావు పాటిల్ అధ్యక్షతన మండల పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలె భాస్కర్ మాట్లాడుతూ ప్రజలను దగా చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి చమరగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో బిజెపి జండా ఎగిరేలా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలోపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథం,రాష్ట్ర ఓబిసి జనరల్ సెక్రటరీ సంజయ్, సుదీర్‌కుమార్, న్యాల్‌కల్ మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌రావు పాటిల్, ఉపాధ్యక్షులు గోపాల్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి శోభారాణి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రావు, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఓబిసి మోర్చా నాయకులు ధన్‌రాజ్, దళిత మోర్చ నాయకులు అర్జున్, నాయకులు పవన్ మహారాజన, ఓంకార్, దుర్గేష్, సంతోష్ పాటిల్,శివకుమార్, ఆనంద్ ఈశ్వర్, సంగమేశ్వర్, వీరేశం, శేఖర్ , బసవరాజ్, బక్కన్న పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు రెగ్యులర్ వేతనాలు చెల్లించాలి

సిఐటియ జిల్లా కార్యదర్శి సాయిలు

జోగిపేట, నవంబర్ 30, ప్రభాతవార్త: మిషన్ భగీరథ కార్మికులకు రెగ్యులర్ వేతనాలు చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు.జోగిపేటలోని సిఐటియు కార్యాలయంలో మిషన్ భగీరథ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు నెలనెలా చెల్లించకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలా కాకుండా వీరికి రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని, అలాగే ఇప్పటివరకు బకాయిపడ్డ వేతనాలు వెంటనే చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇకపోతే చాలీచాలని వేతనాలతో సరైన సేఫ్టీ సౌకర్యాలు లేకున్నప్పటికీ ఇబ్బందులు పడుతూ కూడా పంప్‌హౌజ్‌లలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు కనీసవేతనాలు అమలయ్యేలా లేబర్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి విద్యాసాగర్, యూనియన్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి రాములు, నాయకులు కృష్ణ, వెంకటేశ్, రాములు, ప్రభాకర్ తెలిపారు.

డబుల్‌బెడ్ రూంలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

రాష్ట్రంలో పేదింటి కల నెరవేర్చిన కేసిఆర్

చింత ప్రభాకర్

కంది, నవంబరు 30, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని పేదల స్వంతి ఇంటి కలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నెరవేర్చారని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, హౌండ్లూమ్ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం 96 గృహాలను లబ్దిదారులకు అందించి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథకాలను అందిస్తున్న ఘనత ఒక్క టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ మంజుశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సీడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, డీసీసీబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, ఎంపిపి సరళ పుల్లారెడ్డి, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కంది, కాశీపూర్ గ్రామాల సర్పంచులు విమల వీరేశం, జుబేదాబేగం, జిల్లా మైనార్టీ నాయకులు ఖాజా ఖాన్, నాయకులు మహన్‌రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

రైతులపై చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వాలు

-కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలపై నరోత్తం ఆగ్రహం

విలేఖరులతో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యులు వై నరోత్తం

జహీరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై చిన్నచూపు చూస్తూ దగా చేస్తున్నాయని టిసిసిసి సభ్యులు వై నరోత్తం ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో నరోత్తం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఒరగబెట్టిందేమిటని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ అని అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ రైతు రుణమాఫీ చేసిందా నిలదీశారు. రైతులకు అందే సబ్సిడీలపై రద్దు చేసి రైతులకు దగా చేయలేదా అని విచారం వ్యక్తం చేశారు. నీటి పాలయిన పంటలకు నష్ట పరిహారం అందించనిదే రైతు ప్రభుత్వాలు ఎలా అవుతాయన్నారు. రైతు వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలువెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుడుపల్లి ఎంపిటిసి సభ్యులు సుదర్శన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దిన్, యండి యూ సూఫ్, సొసైటీ డైరెక్టర్ జెట్టప్ప, ముకుంద్‌రెడ్డి, నాగరాజు, శెట్టి తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్‌లో బలవంతపు భూసేకరణ ఆపాలి

రైతులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

సంగారెడ్డి, నవంబర్ 30, ప్రభాతవార్త

బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామంలో త్రిబుల్ ఆర్‌లో భూములు పోతున్న రైతులకు మద్దతుగా సిపిఎం ప్రజాసంఘాల నాయకులు రైతులకు మద్దతుగా నిలబడ్డారు. త్రిబుల్ ఆర్‌లో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా భూములు సర్వే చేయడాన్ని ఆయన ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సమాచారం ఇవ్వకుండా ఏ విధంగా సర్వే చేస్తారని ప్రభుత్వంను ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రస్తుత మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం రైతులతో గ్రామసభ నిర్వహించిన తర్వాతనే రైతుల అభిప్రాయం మేరకు సర్వే, భూసేకరణ చేయాలని అన్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతాంగానికి సున్నం పెట్టే ఆలోచనను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని అన్నారు. విలువైన భూములను ప్రభుత్వం బలవంతంగా పోలీసులను పెట్టి విలువైన భూములను లాక్కుని రైతులను రోడ్డుపాలు చేయడం దుర్మార్గమని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి లేదా మార్కెట్ రేటుకి మూడింతలు అదనంగా చెల్లించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తున్న రైతులను వారికి అండగా నిలబడ్డ సిపిఎం నాయకులను, రైతు సంఘల నాయకులను, రైతులను అక్రమంగా అరెస్టుచేసి బుధేరా పోలీస్ స్టేషనన తరలించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అక్రమంగా భూసేకరణ చేయడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే రైతులతో చర్చలు జరిపి చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని అన్నారు. రైతుల అభిప్రాయాలను పరిగణంలో తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి నరసింహారెడ్డి, సిపిఎం నాయకులు రామచందర్ పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి

మున్సిపల్ కౌన్సిలర్ హరికిష్ణాగౌడ్

జోగిపేట, నవంబర్ 30, ప్రభాతార్త: అందోలు-జోగిపేట మున్సిపాలిటి పరిధిలోని అందోలులో డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, అనర్హులకు కూడా వీటిని కేటాయించారంటూ మున్సిపల్ కౌన్సిలర్ హరికిష్ణాగౌడ్ తహశీల్దారు వెంకటేశంకు వినతిపత్రం అందచేశారు. బుధవారంనాడు అందోలులో డబుల్‌బెడ్రూంలు దక్కని పలువురు నిరుపేద కుటుంబసభ్యులు ఆయనవెంట తహశీల్దారు కార్యాలయానికి రాగా, అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని ఆయన తహశీల్దారుకు విజ్ఞప్తి చేశారు. అందోలులో కొందరు ఉద్యోగస్తుల కుటుంబాలకు చెందిన వారికి, మరికొంతమంది అనర్హులకు వీటిని కేటాయించారని ఆయన పేర్కొన్నారు. జాబితాను మరోసారి విచారణచేసి నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని కోరారు.

దోభీ కార్మికుల వేతనాలు పెంచాలి

జోగిపేట, నవంబర్ 30, ప్రభాతార్త: జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న దోభీ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని సిఐటియు అందోలు మండల కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వీరికి వేతనాలు పెంచాలని కోరారు. వీరికి వేతనాలు పెంచటంతోపాటు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో దోభీ కార్మికుల